వైఎస్సార్‌సీపీ జెండా ఎగురవేస్తాం


మాట్లాడుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి వీరాంజనేయులు


పార్టీ శ్రేణుల నడుమ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థుల రోడ్ షో

- శింగనమలలో విజయం నాదే
- ఎమ్మెల్యే అభ్యర్థి వీరాంజనేయులు

బుక్కరాయసముద్రం: ఎన్నికల్లో సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నాయకత్వంలో ప్రజల ఆశీర్వాదంతో శింగనమల నియోజక వర్గంలో వైఎస్సార్‌సీపీ జెండాను ఎగురవేస్తామని వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వీరాంజనేయులు అన్నారు. శనివారం మండల కేంద్రలో ఎంపీ అభ్యర్థి శంకర నారాయణ, జెడ్పీ చైర్ పర్సన్ గిరిజమ్మ, జిల్లా అధ్యక్షుడు పైలా నరసింహయ్య, రజక కార్పొరేషన్ చైర్మన్ రంగన్నతో కలసి వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మన ఊరికి మన వీరా కార్యక్రమంలో భాగంగా బీకేఎస్ మండల కేంద్రంలో చేపట్టిన ఎన్నికల ప్రచారం హోరెత్తిపోయింది. వీరాకు అభిమానులు గజమాలతో స్వాగతం పలికారు. మండల కేంద్రంలోని అంబేడ్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి వీరా నివాళులర్పించారు.

హేళన చేసిన వ్యక్తికి గుణపాఠం చెప్పండి

సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి నిరుపేద కుటుంబానికి చెందిన దళితునికి ఎమ్మెల్యే టిక్కెట్ ఇచ్చారన్నారు. అయితే ఇదే మండల కేంద్రంలో చంద్రబాబు తనను టిప్పర్ డ్రైవర్‌కు, వేలిముద్రగానికి ఎమ్మెల్యే టిక్కెట్టా.. అంటూ దళితుడు అని చూడకుండా హేళన చేశాడన్నారు. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా అనేక వర్గాలకు చెందిన లక్షలాది మంది నాకు మద్దతు పలికారన్నారు. చంద్రబాబు అహంకారాన్ని నిలదీశారన్నారు. టిప్పర్ డ్రైవర్ అంటూ హేళన చేసిన చంద్రబాబు బుద్ధి చెప్పాలంటే ఈ నెల 13న ఫ్యాన్ బటన్‌పై గుద్దితే టిప్పర్ ఫుల్ స్పీడులో వెళ్లి సైకిల్‌ను నుజ్జునుజ్జు చేస్తుందన్నారు.

అభివృద్ధి చూసి ఓటు వేయండి

వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చిన తరువాత మండలంలో అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టామన్నారు. దేవర కొండపైకి చంద్రబాబు రోడ్డు వేయిస్తామని చెప్పి ప్రజలను మోసం చేశాడన్నారు. జగనన్న ప్రభుత్వంలో ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి రూ.4 కోట్లతో సిమెంట్ రోడ్డు వేశారన్నారు. అండర్ డ్రైనేజీ పనులు చేశామన్నారు. నార్పలలో బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేశామన్నారు. కొండపై ఉన్న ఆ కొండమీద రాయుని దీవెనలతో ప్రజల ఆశీస్సులతో అసెంబ్లీ మెట్లు ఎక్కుతాననే ధైర్యం ఉందన్నారు. ఎన్నికల్లో శింగనమలలో వైఎస్సార్ సీపీ జెండాను ఎగురవేస్తామన్నారు. అదే విధంగా రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 5 ఏళ్ల కాలంలో చేపట్టిన సంక్షేమ పథకాలతో చరిత్రలో నిలిచిపోయే పాలన అదించారన్నారు. జగనన్న చేపట్టిన పథకాల వల్ల రాష్ట్రంలో మళ్లీ అధికారం చేపట్టబోతున్నామన్నారు. 13వ తేదీ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా శంకరనారాయణను గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. అలాగే వైఎస్ జగనన్నను మళ్లీ సీఎం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ భాస్కర్, పార్టీ మండల కన్వీనర్ అంకే నరేష్, సర్పంచు పార్వతి, వైఎస్సార్ సీపీ నాయకులు ఆలూరి రమణారెడ్డి, సొసైటీ అధ్యక్షుడు వెంకటరెడ్డి, గువ్వల రాజశేఖర్‌రెడ్డి, పూల నారాయణస్వామి, చికెన్ నారాయణస్వామి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మిద్దె కుళ్లాయప్ప, ముత్యాల శీన, జేసీఎస్ మండల కన్వీనర్ బయపరెడ్డి, నరసింహారెడ్డి, కొండమ్మ, చేపల రమణ, జెడ్పీ మాజీ సభ్యుడు గువ్వల శ్రీకాంత్‌రెడ్డి, రాధా మనోహర్‌రెడ్డి, శివబాల, రంగా, సాయి, రామక్రిష్టారెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.


అభ్యర్థులు వీరాంజనేయులు, శంకరనారాయణ, పార్టీ జిల్లా అధ్యక్షుడు, పైలా నరసింహయ్య, జెడ్పీ చైర్‌పర్సన్ గిరిజమ్మకు గజమాల వేస్తున్న దృశ్యం


ప్రజలకు మొక్కుతున్న ఎమ్మెల్యే పెద్దారెడ్డి


హాజరైన ప్రజలు, పార్టీ శ్రేణులు

ఫ్యాక్షన్‌ను పెంచి పోషించారు

- జేసీ సోదరులపై ఎమ్మెల్యే కేతిరెడ్డి ధ్వజం
- వైఎస్సార్‌సీపీకి ఓటు వేసి సంక్షేమ ప్రభుత్వాన్ని ఆదరించండి

తాడిపత్రిరూరల్: జేసీ ప్రభాకర్‌రెడ్డి, దివాకర్‌రెడ్డి నియోజకవర్గంలో ఫ్యాక్షన్‌ను పెంచి పోషించారని ఎమ్మెల్యే పెద్దారెడ్డి మండిపడ్డారు. పట్టణంలో శనివారం మైయిన్‌బజార్, పుట్లూరు రోడ్ సర్కిల్‌లో రోడ్ షోలో ఎమ్మెల్యే మాట్లాడారు. తాడిపత్రి లోనే కాకుండా యల్లనూరు, పుట్లూరు మండలాల్లో జేసీ సోదరులు అధిపత్యం కోసం ఫ్యాక్షన్‌ను ప్రోత్సహించారన్నారు. రెండు మండలాల ప్రజలను జేసీ బారి నుంచి రక్షించడానికి తాను ఫ్యాక్షనిస్టుగా మారాల్సి వచ్చిందన్నారు. తాడిపత్రిలో 40 ఏళ్లుగా జేసీ కుటుంబం అన్ని రంగాల వారిని దోచుకుంటోందన్నారు. జేసీ దివాకర్‌రెడ్డి ఉదయం దొంగగా, జేసీ ప్రభాకర్‌రెడ్డి రాత్రి దొంగగా మారి రెక్కీలు నిర్వహిస్తూ ప్రజలను దోచుకున్నారని ఎద్దేవా చేశారు. చందాల పేరుతో పుస్తకాలను వ్యాపారులకు పంపి జేబులు నింపుకున్నాన్నారు. నేను అలాంటి వాడిని కాదని, పుట్టుకతోనే భూస్వామిని అని మా తండ్రి 150 ఎకరాల పొలం ఇచ్చాడన్నారు. కుమారులతో కలిసి మరో వంద ఎకరాలు సంపాదించుకున్నామన్నారు. జేసీ సోదరుల మాదిరి కుంభకోణాలు చేసి, ప్రజలను బెదిరించి అక్రమంగా సంపాదించాల్సిన నీచగుణం లేదన్నారు. ఎన్నికల్లో ఓడినా, గెలిచినా జేసీ కుటుంబం మారిది తాడిపత్రి విడిచి పారిపోయే వ్యక్తిని కాదని, ఎంతటి సమస్యనైనా ఎదుర్కొనే దమ్ము, ధైర్యం ఉందన్నారు. ప్రజల కోసం ముందుండి పోరాడుతానన్నారు. ఎన్నికల్లో జేసీ అస్మిత్ గెలుస్తాడని చేయి చూసి జేసీ ప్రభాకర్‌రెడ్డి జాతకం చెపుతున్నాడని, ఎన్నికల తరువాత కొడుకు ఓడిపోయి చివరికి చెట్టు చూసుకొని అనుచరులకు జాతకం చెప్పుకోవాల్సిన దుస్థితి ఏర్పడుతుందన్నారు. చట్టుపు చూపుగా ఎన్నికల సమయంలో తాడిపత్రికి వచ్చే జేసీ పవన్‌కుమార్‌రెడ్డి దొంగ ఓట్ల పేరుతో యువకులను ప్రోత్సహిస్తూ వారిని కేసుల్లో ఇరికించే ప్రయత్నం చేస్తున్నాడన్నారు. జేసీ పవన్‌కు దమ్ము ఉంటే తాడిపత్రిలో కాపురముండి ప్రజలకు భరోసా కల్పిస్తే నమ్ముతానన్నారు. తాడిపత్రి ప్రజలు జేసీ అరాచక రాజకీయానికి, అక్రమాలు, అవినీతి, దౌర్జన్యాలు, రౌడీజానికి మద్దతిస్తారో, వాటన్నింటిని ధైర్యంగా రూపుమాపిన నాకు మద్దతిస్తారో ఆలోచించుకోవాల్సిన సమయం అసన్నమైందన్నారు. తాడిపత్రి ప్రజలు తెలివైన వారని, తప్పకుండా నాకు మద్దతిస్తారన్న నమ్మకం ఉందని ఎమ్మెల్యే ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి రమేష్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు ఫయాజ్‌బాష, పేరం గోకుల్‌నాథ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. కాగా స్థానిక కార్యాలయం నుంచి సీబీరోడ్డు, అశోక్‌పిల్లర్, మైయిన్ బజార్, గాంధీకట్ట, పట్టణ పోలీసుస్టేషన్ సర్కిల్, యల్లనూరు రోడ్డు సర్కిల్‌ల మీదుగా నిర్వహించిన రోడ్‌షోకు ప్రజలు, పార్టీశ్రేణుల నుంచి విశేష స్పందన లభించింది.


ప్రచారంలో పాల్గొన్న పార్టీ శ్రేణులు

క్లుప్తంగా

సంక్షేమ ప్రభుత్వాన్ని ఆదరించండి


ప్రచారం చేస్తున్న మైనార్టీ నాయకుడు ఫయాజ్ బాషా

తాడిపత్రి: పేద ప్రజలకు సంక్షేమ పాలనను అందించిన వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికి ఓటు వేసి గెలిపించాలని మైనార్టీ నాయకుడు, 2వ వార్డు కౌన్సిలర్ హీరాపురం ఫయాజ్‌బాషా కోరారు. శనివారం ఉదయం వందల మంది ముస్లింలతో కలసి ఆయన 2, 3 వ వార్డుల్లోని పడమటి గేరి, రామచంద్ర లాడ్జి, మెయిన్ బజార్, నాగులకట్ట, పాల స్టోర్, బండ మసీద్, యాసీన్ వలి దర్గా ప్రాంతాల్లో అనంతపురం ఎంపీ అభ్యర్థి శంకరనారాయణ, తాడిపత్రి ఎమ్మెల్యే అభ్యర్థి కేతిరెడ్డి పెద్దారెడ్డి తరపున ప్రచారం చేశారు. గడచిన ఐదు సంవత్సరాల కాలంలో సంక్షేమ పథకాల ద్వారా అన్ని రకాల వర్గాల ప్రజలను ఆదుకున్న సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని విస్మరించి, ఏ ఒక్క హామీని గత పాలనలో నిలబెట్టుకోలేని చంద్రబాబుని నమ్మితే భవిష్యత్ అంధకారమేనన్నారు. వైఎస్సార్‌సీపీకి ఓటు వేసి సంక్షేమ పథకాలను కొనసాగించుకోవాలన్నారు.

జగన్ సీఎం కావాలని చండీయాగం


చండీ యాగం చేయిస్తున్న గజ్జల నరేష్

పెద్దపప్పూరు: మండలంలోని చీమలవాగుపల్లిలో శనివారం వైఎస్సార్‌సీపి వీరాభిమాని గజ్జెల నరేష్ 2024లో సీఎంగా వైఎస్ జగన్ హన్ రెడ్డి, తాడిపత్రి ఎమ్మెల్యేగా కేతిరెడ్డి పెద్దారెడ్డి అఖండ మెజార్టీతో గెలుపొందాలని వేదపండితుల నేతృత్వంలో చండీయాగం చేశారు. 2019లో కూడా యాగం చేసినట్లు ఆయన తెలిపారు.మాఊరి మనవడే మళ్లీ సీఎం అవుతారని గ్రామస్తులు అభిప్రాయం వ్యక్తం చేశారు.

బీఎల్‌ఓలతో సమావేశం

పుట్లూరు: మండలకేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో శనివారం బూత్ లెవల్ అధికారులతో తహసీల్దార్ మల్లికార్జునస్వామి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పోలింగ్ స్టేషన్ల వద్ద బారికేడ్లు, టెంట్లు, ఇతర ఏర్పాట్లపై సూచనలిచ్చారు. పోలింగ్ స్టేషన్ల వద్ద అన్ని వసతులు ఏర్పాటు చేయాలన్నారు.

పోలింగ్ బూత్‌ల పరిశీలన

పుట్లూరు: మండలంలోని మడుగుపల్లి, శనగలగూడూరు తదితర గ్రామాల్లోని పోలింగ్ బూత్‌లను శనివారం డీఎఫ్‌ఓ వినీత్‌కుమార్ పరిశీలించారు. ఈ నెల 13న నిర్వహించే ఎన్నికలకు సంబంధించి ఏర్పాటు చేయాల్సిన మౌలిక వసతుల గురించి అధికారులకు సూచనలిచ్చారు. కార్యక్రమంలో తహసీల్దార్ మల్లికార్జునస్వామి, బీఎల్‌ఓలు పాల్గొన్నారు.

ముస్లింలు ఓటు వేసే ముందు ఆలోచించండి


మైనార్టీ నాయకుడు ఫయాజ్‌బాషా

తాడిపత్రి: ముస్లింలంతా ఆలోచించి ఓటు వేయాలని వైఎస్సార్‌సీపీ మైనార్టీ సీనియర్ నాయకుడు, కౌన్సిలర్ హీరాపురం ఫయాజ్‌బాషా కోరారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ముస్లింల రిజర్వేషన్లను రద్దు చేస్తామన్న బీజేపీతో కూటమిగా జతకట్టిన టీడీపీ, జనసేన ముస్లింలకు ఎలా మేలు చేయగలుగుతారో ఆలోచించాలన్నారు. కూటమిగా జతకట్టిన చంద్రబాబు నాయుడు, పవన్‌కళ్యాణ్ ఇప్పటి వరకు అమిత్ షాతో రిజర్వేషన్ల రద్దు విషయం వ్యాఖ్యల్ని వెనక్కు తీసుకుంటున్నట్లు ఒక్క ప్రకటన చేయించలేదన్నారు. ముస్లింలపై కక్ష కట్టిన బీజేపీతో జత కట్టిన పార్టీలకు మనమంతా ఓటుతో బుద్ధి చెబుతామన్నారు. ముస్లింల రిజర్వేషన్లను కాపాడుతూ, వారికి రాజకీయంగా సముచిత స్థానం కల్పించిన వైఎస్సార్‌సీపీ వల్ల కలిగిన మేలును గురించి ఆలోచించాలన్నారు. రాష్ట్ర ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని వైఎస్సార్‌సీపీకి ముస్లింలందరూ మద్దతు తెలపాలని కోరారు. తాడిపత్రిలో గతంలో పాలకులు సాగించిన అరాచకాలు అన్నీ ఇన్నీ కావని, అలాంటి పాలకులను కాదని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి పాలనలో అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా జీవిస్తున్నారన్నారు. వైఎస్సార్‌సీపీని గెలిపించి, మరో మారు ముఖ్యమంత్రిగా జగనన్నను ఎన్నుకుంటేనే ముస్లింలకు భవిష్యత్ ఉంటుందన్నారు. సోమవారం ఓటు వేసే ముందు ఒక్క క్షణం ఆలోచించాలని ముస్లిం సోదరులకు ఆయన పిలుపునిచ్చారు.

వైఎస్సార్‌సీపీని మరోసారి ఆదరించండి

యాడికి: అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందాలంటే వైఎస్సార్‌సీపీని మరోసారి ఆదరించాలని వైఎస్సార్‌సీపీ నాయకుడు తలారి నాగేష్ ఓటర్లను కోరారు. మండలంలోని రాయలచెరువు గ్రామంలో ఉన్నత పాఠశాల, స్టేట్‌బ్యాంకు వీధుల్లో గ్రామ నాయకులతో కలసి ఆయన ప్రచారం చేశారు. దేశంలో ఎక్కడా లేని విధంగా పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలందించిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ కమిటీ సభ్యుడు వేలూరు జగదీస్ చౌదరి, నాయకులు రవికాంత్, శివయ్య, జిలాన్, ఉపేంద్రగౌడ్ తదితరులు పాల్గొన్నారు.


రాయలచెరువులో ప్రచారం చేస్తున్న నాయకులు

పోలింగ్ విధుల్లో అప్రమత్తంగా ఉండండి


మాట్లాడుతున్న ఏఆర్ అడిషనల్ ఎస్పీ లక్ష్మీనారాయణ

శింగనమల: ఎన్నికల రోజు పోలింగ్ కేంద్రాల వద్ద విధుల్లో అప్రమత్తంగా ఉండాలని ఏఆర్ అడిషనల్ ఎస్పీ లక్ష్మీనారాయణ సూచించారు. శనివారం శింగనమలలో ఎన్నిక సిబ్బందికి డీఎస్పీ వెంకశివారెడ్డితో కలసి ఆయన పలు సూచనలు చేశారు. ఆయన మాట్లాడుతూ పోలింగ్ కేంద్రానికి 200 మీటర్ల దూరంలో వాహనాలు ఉంచాలన్నారు. గుర్తింపు కార్డు ఉన్న ఓటర్లను మాత్రమే ఓటు వేసేందుకు అనుమతించాలన్నారు. డీఎస్పీ మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల్లో ఎలాంటి గొడవలు జరగకుండా అన్ని చర్యలు చేపట్టామన్నారు. కార్యక్రమంలో సీఐ శ్రీధర్, ఎస్ఐ చంద్రశేఖర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్‌కు ఏర్పాట్లు పూర్తి


గార్లదిన్నెలో పోలింగ్ కేంద్రాల్లో ఫ్యాన్లు, సీసీ కెమెరాలు ఏర్పాటు చేసిన దృశ్యం


గార్లదిన్నెలో క్యూలైన్ కోసం బారికేడ్లు ఏర్పాటు చేసిన దృశ్యం

గార్లదిన్నె: మండలంలో అసెంబ్లీ ఎన్నికలకు సర్వం సిద్ధమైంది. మండల వ్యాప్తంగా 50 పోలింగ్ కేంద్రాల్లో 45,291 మంది ఓటర్లు ఉన్నారు. సోమవారం పోలింగ్ కోసం ఎన్నికల అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. అలాగే ప్రతి పోలింగ్ బూత్‌లో సీసీ కెమెరా, ఫ్యాన్లు, విద్యుత్ సౌకర్యం, తాగు నీరు, ఓటర్లకు మరుగుదొడ్ల సౌకర్యం కల్పించనున్నారు. అదేవిధంగా ఓటర్లు క్యూలో వెళ్లి ఓటు వేసేవిధంగా బారికేడ్లు ఏర్పాటు చేశారు. పోలింగ్ కేంద్రాలు వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

ఎమ్మెల్యే సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరిక


పార్టీలో చేరిన వారితో ఎమ్మెల్యే పెద్దారెడ్డి

తాడిపత్రిరూరల్: స్థానిక కార్యాలయంలో శనివారం ఎమ్మెల్యే పెద్దారెడ్డి సమక్షంలో రవీంద్రారెడ్డితో పాటు పలువురు వైఎస్సార్‌సీపీలో చేరారు. పెద్దవడుగూరు మండల కేంద్రానికి చెందిన టీడీపీ మద్దతుదారుడు రవీంద్రారెడ్డి పార్టీ వీడి ఎమ్మెల్యే సమక్షంలో పార్టీ కండువా కప్పుకున్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులమై పార్టీలో చేరామన్నారు. తాడిపత్రిలో ఎమ్మెల్యే పెద్దారెడ్డిని గెలిపించేందుకు కృషి చేస్తామన్నారు.

టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరిక


పార్టీ కండువా వేసి ఆహ్వానిస్తున్న సర్పంచ్ వెంకట్రాముడు

శింగనమల: మండలంలోని గురుగుంట్ల గ్రామంలో టీడీపీకి చెందిన రెండు కుంటుబాలు శనివారం వైఎస్సార్‌సీపీలోకి చేరాయి. పార్టీలోకి చేరిన బద్రి, కనంపల్లి రమేష్‌కు సర్పంచ్ వెంకట్రాముడు కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు వెంకటేష్, జగన్, నాగలింగ, పుల్లప్ప, వెంకట్రాముడు తదితరులు పాల్గొన్నారు.

మూగబోయిన మైకులు..

గార్లదిన్నె: ఎన్నికల ప్రచారానికి తెరపడింది. ఎన్నికల షెడ్యూల్ మొదలైనప్పటి నుంచి తాడిపత్రి, శింగనమల నియోజకవర్గాల్లో హోరెత్తిన ప్రచారం శనివారం సాయంత్రం 5 గంటలతో ముగిసింది. సోమవారం పోలింగ్ జరుగనున్న నేపథ్యంలో అందరి దృష్టి పోలింగ్ పైనే ఉంది. ప్రజలంతా ఏ పార్టీ వైపు మొగ్గ చూపుతారన్నది ఇప్పుడు ఉత్కంఠ రేకెత్తిస్తోంది. రాజకీయ నాయకులందరూ చివరి నిమిషం వరకూ సర్వశక్తులను ఒడ్డి ప్రచారం చేశారు. గ్రామాల్లో ప్రధాన వీధులన్నీ ప్రచార రథాలు, పార్టీల పాటలతో నేతల ప్రసంగాలతో మార్మోగిపోగా, ప్రచారం ముగియడంతో ఒక్కసారిగా ప్రశాంత వాతావరణం నెలకొంది. పోలింగ్ నేపథ్యంలో భద్రత కట్టుదిట్టం చేశారు.

ముమ్మరంగా అత్తా కోడళ్ల ప్రచారం


ఓటు అడుగుతున్న ఎమ్మెల్యే సతీమణి


ఓటు వేయాలని కోరుతున్న పెద్ద కోడలు


ఓటు కోసం అభ్యర్థిస్తున్న చిన్నకోడలు

తాడిపత్రిరూరల్: ఎన్నికల ప్రచారానికి చివరి రోజు అయిన శనివారం అత్తా కోడళ్లు ప్రచారం ముమ్మరం చేశారు. ఎమ్మెల్యే పెద్దారెడ్డి గెలుపు కోసం ఆయన సతీమణి రమాదేవి పట్టణంలోని గాంధీనగర్, 3వ వార్డులోని పాండురంగస్వామి దేవాలయం, ఎద్దులగేరి ,బండామసీదు వద్ద, పెద్దకోడలు సాయి అర్చితారెడ్డి, 35వ వార్డులో చిన్న కోడలు మౌనామృతారెడ్డి ప్రచారం చేశారు. ఇంటింటికి వెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఎమ్మెల్యేపెద్దారెడ్డిని గెలించాలని కోరారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలు కొనసాగాలన్నా, తాడిపత్రిలో అభివృద్ధితో కూడిన ప్రశాంత వాతావరణ ఉండాలన్న ఎమ్మెల్యే పెద్దారెడ్డికి ఓటు వేయాలని కోరారు.

ఓటర్లను ప్రలోభాలకు గురిచేస్తే కఠిన చర్యలు

తాడిపత్రి అర్బన్: పోలింగ్ రోజు రాజకీయ నాయకులు ఓటర్లను ప్రలోభాలకు గురిచేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అదనపు ఎస్పీ రామకృష్ణ హెచ్చరించారు. శనివారం స్థానిక అర్బన్ పోలీస్‌స్టేషన్‌లో డీఎస్పీ గంగయ్యతో కలసి మీడియా సమావేశం నిర్వహించారు. పోలింగ్ సందర్భంగా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశామన్నారు. పోలింగ్ కేంద్రాలకు 200 మీటర్ల దూరంగా రాజకీయ నాయకులు, ఇతరులు వాహనాలను పార్కింగ్ చేసి ఓటు వేసేందుకు పోలింగ్ కేంద్రాల్లోకి వెళ్లాలన్నారు. 100 మీటర్ల లోపు రాజకీయ నాయకులు ఎటువంటి ప్రచారాలు చేయకుండా నిషేధించామన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థులు వారికి కేటాయించిన వాహనాల్లో ఐదుగురికి మించి ప్రయాణించకూడదన్నారు. పోలింగ్ అధికారులు, సిబ్బంది విధిగా గుర్తింపు కార్డులను కలిగి ఉండాలన్నారు. అధికారుల అనుమతి లేనిదే పోలింగ్ కేంద్రాల్లోకి ఎవరూ వెళ్లకూడదన్నారు. పోలింగ్ కేంద్రాల వద్దకు ఓటర్లను తరలించేందుకు వాహనాలను ఉపయోగిస్తే సీజ్ చేస్తామని హెచ్చరించారు. నియోజకవర్గ వ్యాప్తంగా 39 రెవెన్యూ రూట్లను నిర్ణయించామన్నారు. స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్‌కు డీఎస్పీ ఇన్‌చార్జిగా వ్యవహరిస్తారని, ఒక పోలీస్ స్టేషన్‌కు ఐదు క్యూఆర్టీ బృందాలుంటాయన్నారు. 59 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించామన్నారు. వీటిలో ప్రతి చోటా బీఎస్ఎఫ్ బలగాలతో బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు.

ఉరేసుకుని వ్యక్తి ఆత్మహత్య

యాడికి: జీవితంపై విరక్తి చెంది ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు తెలిపిన మేరకు... యాడికి మండలం పెద్దపేట గ్రామానికి చెందిన శివప్రసాద్ (54), రాజమ్మ దంపతులకు ఓ కుమారుడు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. దంపతులిద్దరూ గ్రామ సమీపంలోని పౌడర్ మిల్లులో దినసరి కూలీలుగా పనిచేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నారు. ఇటీవల శివప్రసాద్ తాగుడుకు బానిసయ్యాడు. దీంతో పనులకు పోకుండా జులాయిగా తిరగడం మొదలు పెట్టాడు. తరచూ తనకు మద్యం కొనుగోలుకు డబ్బు ఇవ్వాలంటూ భార్యతో గొడవపడేవాడు. ఇదే అంశంగా శనివారం ఉదయం దంపతుల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. ఆ సమయంలో క్షణికావేశానికి లోనైన శివప్రసాద్ ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యాన్‌కు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఆలస్యంగా ఈ విషయాన్ని గమనించిన కుటుంబ సభ్యులు ఇరుగు పొరుగు వారి సహాయంతో శివప్రసాద్‌ను కిందికి దించి యాడికి ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకెళ్లారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే ఆయన మృతి చెందినట్లు నిర్ధారించారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు.


మృతుడు శివప్రసాద్

ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయండి


జూటూరులో ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

పెద్దపప్పూరు: మండల వ్యాప్తంగా శనివారం వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని వాడవాడలా విస్తృత ప్రచారం చేశారు. జేసీ సొంతూరైన జూటూరులో ఎర్రగుడి రామ్మోహన్ రెడ్డి, జేఎస్ఎస్ కన్వీనర్ పెద్దిరెడ్డి, ఎంపీటీసీ అనిల్ కుమార్ రెడ్డి, ఎర్రగుడి రవి ప్రసాద్‌రెడ్డి ఇంటింటికి వెళ్లి సంక్షేమ పథకాలను వివరించారు. ఎమ్మెల్యే పెద్దారెడ్డిని మరోసారి గెలిపించాలని వారు కోరారు.